నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం । 3 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 10

దేశ వ్యాప్తంగా కోట్లల్లో డబ్బు కొల్లగొట్టిన

## సైబర్ నేరస్థుల జంట అరెస్టు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2 లో



ప్రజలు సుభిక్షంగా ఉండాలని

## వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు

నక్షత్ర మాల దీక్షను పూర్తి చేసి విరమణ చేసిన

మంత్రి పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లి సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలం భద్రకాళీ సమేత కొత్తకొండ వీరభద్ర స్వామి 27 రోజుల నక్షత్ర దీక్ష మాల విరమణ సందర్భంగా స్వామి వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.నక్షత్ర మాల విరమణ సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయం నుండి ఇరుముడితో ఇతర మాలాదారన స్వాములతో కాలి నడకన స్వామి వారి నామస్మరణ చేస్తూ సాహసోపేతంగా చిరు జల్లుల మధ్య కొత్త కొండ గుట్టపైకి ఎక్కి కుటుంబ సభ్యులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్‌తో మిగతా 2లో..



అధికారులు సేవా దృక్పథంతో

## ప్రజలకు సేవలందించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్2,మేజర్ న్యూస్ (సూర్య): అధికారులు అంకితభావంతో,సేవా దృక్పథంతో ప్రజలకు సేవలందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖమంత్రి, ధనసరి అనసూయ సీతక్క సూచించారు.భారీ వర్షాల కారణంగా జిల్లాలో పరిస్థితులను సమీక్షించడం కోసం ఆదివారం రాత్రి జిల్లా కేంద్రానికి హుటాహుటిన చేరుకున్న మంత్రి సీతక్క కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి సుదీర్ఘమైన సమావేశం మిగతా 2లో..

- జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో ప్రాణ,ఆస్తి పశు,నష్టం భారీగా తగ్గింది
- ఉద్యోగుల సేవలు మరువలేనివి
- మరింత ఉత్సాహంతో సిబ్బంది పనిచేయాలి
- మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ సీతక్క
- భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో విస్తృతంగా పర్యటన

కోటగుళ్ల గణపేశ్వరునికి


## లక్ష బిల్వార్చన

అభిషేకంలో పాల్గొన్న భక్తులు

పొలాల అమావాస్య సందర్భంగా బిల్వ పత్రాలతో ప్రత్యేక అలంకరణ

కోటగుళ్లలో ముగిసిన శ్రావణమాసోత్సవాలు

4 లో





## ముమ్మరంగా కొనసాగుతున్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు

సంఘటన స్థలాన్ని పరిశీలించిన

రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

2 లో

## గల్లంతైన మోతీలాల్ మృతి

- ఘటనా స్థలానికి దగ్గర్లోని పొలాల్లో కనుగొన్న పోలీసులు



## కుమారుడి ఆచూకీ కోసం తల్లిదండ్రుల ఎదురుచూపులు

నేవీ ఉద్యోగం కోసం

ఇరాన్ వెళ్లి కనిపించని కుమారుడు

ఆదుకోవాలంటూ

కేంద్ర సహాయ మంత్రి

బండి సంజయ్‌ని

ఆశ్రయించిన బాధిత కుటుంబం



8 లో

# అధికారులు సేవా దృక్పథంతో ప్రజలకు సేవలందించాలి





మొదటి పేజీ తరువాయి..

నిర్వహించి అధికారులకు నష్ట నివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు, సలహాలు జారీ చేశారు.ఆదివారం రాత్రి నుండి సోమవారం సాయంత్రం వరకు జిల్లాలోనీ పురుషోత్తమ గూడెం, సీతారాం తండా, తాళ్లపూసపల్లి, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, రావిరాల, ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులకు మనోధైర్యాన్ని అందించారు. జిల్లాలో సామాన్య ప్రజలకు, రైతులకు వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చెరువులు, కుంటలు,వాగులు, ప్రమాద స్థాయిలో ఉండడంవల్ల ప్రజలు అటువైపు వెళ్ళకుండా పోలీస్ సిబ్బంది చూడాలని సూచించారు.సామాన్య ప్రజలకు నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం ప్రమాద సంఘటన, నెల్లికుదురు మండలం రావిలాల సంఘటనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాణనష్టం,ఆస్తినష్టం, జరుగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాజిక మాధ్యమాల ద్వారా అధికారులను అలర్ట్ చేయాలన్నారు. నిరంతరాయంగా, పగలు రాత్రి ప్రజలకు సమాచారం చేరవేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా లెవల్, మండల లెవల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.ఈ సందర్భంగా మండల తహశీల్దార్, ఎంపి డిఓ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతీ మండల కేంద్రాల, గ్రామాలలో విద్యుత్, రవాణా, రోడ్డు,ఆస్తి,ప్రాణ నష్టం, పశు నష్టం, పరిస్థితుల పై అధికారులు అలర్ట్ గా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.జిల్లా స్థాయిలో 5 మెన్ కమిటీ వేసి విపత్తు జరిగినపుడు తీసుకోవాల్సిన చర్యలకై కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. డ్రికింగ్ వాటర్, పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి, అందరూ అలర్ట్ గా ఉండి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాత్రి జిల్లా కేంద్రంలోనే బస చేసి సోమవారం రోజు భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పురుషోత్తమాయగూడెం, సీతారాం తండా గ్రామాలలోని రోడ్లను, పునరావవాస కేంద్రాలకు తరలించాలని అదేవిధంగా ప్రజలెవారు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని బంధం చెరువు, తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ తో కలిసి పరిశీలించి దెబ్బతిన్న రోడ్లను యుద్ద ప్రాతిపదికన పనులు చేపట్టాలని, జనజీవనం స్తంభించకుండా ప్రత్యామ్నాయ దారులలో ప్రజలకు ఇబ్బందులు కలుగాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్, సంతోష్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి బాధితులు వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, పోలేపాక నాగరాజు, భూక్య అనూష, తదితరులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామంలో వరద ప్రభావిత,బాధితులను పరామర్శించి, గ్రామంలోని ప్రాంతాలను, పరిశీలించి, వారికి మనోధైర్యమిచ్చారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని, వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు



కేసముద్రం, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో శనివారం సాయంత్రం నుండి ఆదివారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం వల్ల నీటి ప్రవాహ ఉధృతికి కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలోని పెద్ద మోరి, తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ కింద ఉన్న కంకర,మట్టి కొట్టుకపోయి అప్ అండ్ డౌన్ రైలు పట్టాలు గాలిలో తెలియాడిన విషయం పాఠకులకు విధితమే. వెంటనే స్పందించిన రైల్వే అధికారులు ఆదివారం సాయంత్రం నుండే ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టారు.సంఘటన స్థలం వద్ద ముమ్మరంగా నిర్వహిస్తున్న ట్రాక్ పునరుద్ధరణ పనులను దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సోమవారం ఉదయం పరిశీలించారు.ఈ సందర్భంగా వీలైనంత త్వరగా రైల్వే ట్రాక్ ను పునరుద్ధరించి, రైళ్లు యధావిధిగా నడిచేందుకు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను జీఎం అరుణ్ కుమార్ జైన్ ఆదేశించారు. కాగా రైల్వే ట్రాక్ మరమ్మతులు పూర్తి కానుండడంతో మంగళవారం నుండి డోర్నకల్,కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య రైళ్లు యధావిధిగా నడవనున్నట్లు సమాచారం.

## గల్లంతైన మోతీలాల్ మృతి

### ఘటనా స్థలానికి దగ్గర్లోని పొలాల్లో కనుగొన్న పోలీసులు

మరిపెడ,సెప్టెంబరు 02,మేజర్ న్యూస్(సూర్య):కుమార్తెను శంషాబాద్ విమానాశ్రయంలో దింపేందుకు బయల్దేరి ఆకేరు వాగులో గల్లంతైన నూనవత్ మోతీలాల్ మృతదేహాన్ని సోమవారం పోలీసులు సమీప పంట పొలాల్లో గుర్తించారు.వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం,గేట్ కారేపల్లి శివారు గంగారంతండాకు చెందిన నూనావత్ మోతీలాల్(55),ఆయన కుమార్తె యువ శాస్త్రవేత్త అశ్విని(25) ఆదివారం తెల్లవారుజామున శంషాబాద్ కు వయా మరిపెడ మీదుగా వెళ్తుండగా మండలంలోని పురుషోత్తమయాగూడెం వద్ద ఆకేరు నదీ వంతెన వద్ద ప్రవాహంలో చిక్కుకుని గల్లంతయ్యారు.ఆదివారం అశ్విని మృతదేహం గుర్తించగా సోమవారం తండ్రి మృతదేహం గుర్తించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు సీఐ రాజ్ కుమార్ తెలిపారు.



## ప్రజలు సుభిక్షంగా ఉండాలని వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు

మొదటి పేజీ తరువాయి..

కలిసి శివలింగాన్ని దర్శించుకున్నారు. దక్ష యాగం తదనంతరం తపోవనర్థం వీరభద్రుడు అతమలింగం రూపం లో వెలిసాడు అని శాస్త్ర ప్రవచనం అందుకే భక్తులు సంవత్సరం లో ఒక్కరోజు పొలాల అమావాస్య సందర్భంగా కొండ పై గల ఆత్మలింగానికి కాలి నడకన వెళ్లి పాడి పంటలు సమీవృద్ధి గా కలగాలి కాకతీయుల కాలం నుండి ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనువాయితి.అనంతరం ప్రత్యేక పూజలు చేసి 27 రోజుల నక్షత్ర మాల విరమణ చేశారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ,హుస్నాబాద్ నియోజకవర్గ ముఖ్య నేతలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తకొండ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కొత్తకొండ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం వీరభద్ర నక్షత్ర మాల విరమణ చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జంగా తో పాటు ధర్మపురి ఔజ అడ్లూరి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## దేశ వ్యాప్తంగా కోట్లల్లో డబ్బు కొల్లగొట్టిన సైబర్ నేరస్థుల జంట అరెస్టు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి , సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందిస్తామని మోసానికి పాల్పడుతూ ఆన్లైన్లో దేశ వ్యాప్తంగా ప్రజల నుండి కోట్ల రూపాయలను కొల్లగొట్టిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒక మహిళతో సహా ఇద్దరు సైబర్ నేరగాళ్ళను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు సొమవారం అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వీరి నుండి పోలీసులు చెక్కు బుక్కులు, క్రెడిట్ , డెబిట్ కార్డులు, పెన్ డ్రైవ్లను, సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ తమిళనాడు రాష్ట్రం తాంబరం పట్టణానికి చెందిన జసిల్ (38), ప్రీతి (32) ఇద్దరు సైబర్ నిందితులు గత కొద్ది కాలంగా పెట్టిన పెట్టుబడికి ఎక్కువ డబ్బులు తిరిగి వస్తాయని తప్పుడు ప్రచారంతో గొల్డ్యాన్ సచ్, యాం బ్రాండింగ్స్ అనే తప్పుడు వెబ్సైట్లలో ప్రజలతో భారీ మొత్తంలో డబ్బు పెట్టుబడి పెట్టించి, ఇలాంటి పెట్టుబడుల కోసం నిందితులు రెండు ప్రవేట్ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి ఖాతాల్లో జమైన డబ్బును విత్ డ్రా చేసి సైబర్ జంట జల్సాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేసేవారని తెలిపారు. ఇదే రీతిలో హనుమకొండకు చెందిన ఒక వ్యక్తి ఈ సైబర్ నేరగాళ్ల తప్పుడు ప్రచారాన్ని నమ్మి వీరూ సూచించిన నకిలీ వెబ్ సైట్లలో సూమారు 28 లక్షల రూపాయలను పెట్టుబడి పెట్టి మోసపోయినట్లుగా గుర్తించాడని తెలిపారు. దీనితో వరంగల్ సైబర్ క్రైమ్ విభాగం పోలీసులను అశ్రయించడంతో పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సైబర్ క్రైం ఏసిపి విజయ్కుమార్ అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు టెక్నాలజీ అధారంగా నిందితులను గుర్తించి పోలీసులు ఆదివారం ఈ కిలాడీ జంటను చెన్నైయ్లోని సలయూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసి స్థానిక జిల్లాలో కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు. అనంతరం సైబర్ విభాగం పోలీసులు నిందితులను సోమవారం ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్కు తీసుకవచ్చారని తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను పోలీసులు విచారించగా నిందితులు వరంగల్ కమిషనరేట్ పరిధిలో రెండు సైబర్ నేరాలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు, దేశ వ్యాప్తంగా సూమారు 150కి పైగా సైబర్ నేరాలకు పాల్పడి ప్రజలను మోసం చేసి పెట్టుబడుల రూపంలో కోట్ల రూపాయల డబ్బులను వసూళ్లకు పాల్పడగా, ఈ సైబర్ నేరస్థుల జంట తెలంగాణ రాష్ట్రంలో 15 నేరాల్లో మూడు కోట్లకు పైగా డబ్బు వసూలు చేసినట్లు నేరస్థులు అంగీకరించినట్లు సిపి తెలిపారు. ముఖ్యంగా ఇంత మొత్తంలో మోసానికి పాల్పడిన నిందితులు ఏ ఖాతాలకు డబ్బు మళ్లించారు అనే దానిపై కూడా విచారణ చేపట్టడంతో పాటు నేరాల్లో ప్రత్యక్ష్యం గాని, పరోక్షంగాని పాల్గోన్న నిందితులు అరెస్టు చేస్తామన్నారు. నిందితులు వినియోగించిన బ్యాంక్ ఖాతాలకు సంబందించిన లావాదేవి లను నిలిపి వేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. ఈ సందర్భంగా సైబర్ నేరస్థుల జంటను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్స్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్.ఐలు చరణ్ కుమార్, శివకుమార్, ఏఏఓ సల్మాన్పాషా, కానిస్టేబుళ్ళు రాజు, ఆంజనేయులు, దినేష్, అనూషలను పోలీస్ కమిషనర్ అభినందించారు. మీడియా సమావేశంలో అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



వెంకటాపురం నూగూరు ఆగస్టు 2 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ పి ఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి ని, వారి భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని కొనియాడారు.అదే విధంగాప్రియతమ నాయకుడు మచ్చలేని మహామనిషి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించారంటే ఇంకా నమ్మలేకున్నామన్నారు. ప్రజలకు చేరువయ్యే పలు సంక్షేమ పథకాలు ప్రారంభించి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇప్పుడున్న ప్రతి నాయకుడు కూడా ఆయన అడుగుజాడల్లో నడవాలని, అలాంటి పరిపాలన అందించిన ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిడెం శివ ధనపనేని నాగరాజు చిట్టెం సాయి మాజీ ఎంపీటీసీకొండపర్తి సీతాదేవి రమేష్ బాబుతోట శ్రీనివాస్ రావు మొలకల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు,

## మాట ఇస్తే తప్పని నాయకుడు వైఎస్ఆర్

## ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు



మంగపేట, సెప్టెంబర్ 2, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండల కేంద్రంలోని వై ఎస్ ఆర్ సెంటర్ వద్ద ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ విగ్రహంకు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని సర్కార్ ధవాఖానలోని రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ఉమ్మడి రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి పార్టీ అధికారం లోకి రావడానికి ఎంతో శ్రమించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి 16 వ ముఖ్యమంత్రి గా చేశారని అన్నారు. 1978 లో పులివెందుల నుండి తొలిసారి శాసన సభ కు ఎన్నిక కాగా మొత్తం 6 సార్లు అదే శాసన సభ కు ఎన్నికై, కడప లోక్ సభ నియోజకవర్గం నుండి 4 సార్లు పార్లమెంట్ కి అడుగుపెట్టారని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి సారి ఓటమి ఎరుగని నాయకుడు గా చరిత్ర సృష్టించాడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వై ఎస్ ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బీభత్సంలో చిక్కుకున్న ప్రజలను పరామర్శించిన మంత్రి ధనసరి సీతక్క

**సామాన్య ప్రజలకుసహాయంగా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది**

**కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





నెల్లికుదురు సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్(సూర్య) గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతోవాగులు వంకలు చెరువులు పొంగి వరదల్లో చిక్కుకున్న ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ మంచి నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క పర్యటించి బాధితులకు మనోధైర్యం ఇచ్చారు.సోమవారం మండలంలోని రావిరాల గ్రామంలోవరదప్రభావిత ప్రాంతాల బాధితులనుమంత్రి సీతక్క, పార్ల మెంటు సభ్యులు బలరాం నాయక్,శాసనసభ్యులు మురళి నాయక్,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ పరిశీలించి ,పరా మర్శించారు. అనంతరంవిలేకర్ల సమావేశంలోమంత్రి సీతక్క మాట్లాడుతూ వరదల్లో మునిగి ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలకు అండగా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు.వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని,అదేవిధంగాచెరువు నిర్మాణాన్ని తాత్కాలికంగా చేపట్టి శాశ్వత పరి ష్కారాన్ని చూస్తామని అన్నారు.ప్రజల ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లివీలైతే ముఖ్యమంత్రినిస్వయంగా తీసుకువచ్చిపరిశీలించే దిశగాకార్య చరణ సిద్ధం చేస్తామని అన్నారు.ప్రభుత్వం నుండిపనులు చేయడంకనీసం రెండు మూడు రోజుల సమయం పడుతుందని ఈలోపుస్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు మానవత్వాన్ని చాటుకొని కనీస సేవలు అందించాలని అన్నారు.వరద బాధితులు ఎవరు ఎలాంటి నష్టపోయినవారందరికీ న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు.వర్షాల కారణంగా వారుతినడానికి ఉండడానికి పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని, హెల్త్ క్యాంపులు కూడా అందుబాటులో ఉన్నాయని,ఈ వరద కారణంగాజ్వరాలు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందునహెల్త్ క్యాంపులను వినియోగించుకోవాలని సూచిం చారు. ఈ పర్యటనలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్,నాయకులుసత్యపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,బాలాజీ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులుబండపల్లి కృష్ణ,రాస వెంకట్ రెడ్డి, అధికారులు,మండల నాయకులు తదితరులు ఉన్నారు.



# సోమవతి అమావాస్య రోజున ఘనంగా రుద్రాభిషేకాలు





నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవతి అమావాస్య రోజున సోమవారం రుద్రాభిషేకాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు బి.వి.ఎన్.శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు పంచామృతాభిషేకాలు చేసారు. అపమృత్యు దోషాలను తొలగించమని నవగ్రహాలలో ఒకరైన చంద్రుడు వేడుకుంటే పరమశివుడు ఆ కోరికను మన్నించగా అమావాస్య తో కూడిన సోమవారం రోజున చంద్రుడు రుద్రాభిషేకం నిర్వహించి స్వామి అనుగ్రహాన్ని పొందుతారు. ఆనాటి నుండి సోమవతి అమావాస్యగా పేరొందిన రోజున భక్తులు పరమశివుడిని భక్తిశ్రద్ధలతో కొలిచి పరమేశ్వరుడి అనుగ్రహాన్ని పొందుతుండడం ఆచారంగా వస్తుంది. ఈ విశేష రోజున శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు శివార్చనలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. యధాశక్తిగా



ముక్కోటి దేవతలు ఒక్క చోటే కొలువయ్యే గోమాతను కూడా దర్శించి కొలిచారు. ఈ సందర్భంగా అర్చకులు శాస్త్రి మాట్లాడుతూ నెల రోజుల పాటు సాగిన శ్రావణ మాస వేడుకలు నేటితో పూర్తయ్యాయన్నారు. ఆలయంలో ప్రతి సోమవారం రుద్రాభిషేక కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయన్నారు . ఉదయం 8 గంటల ప్రాంతంలో అభిషేక కార్యక్రమం సాగుతుందని ,భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూజాది కార్యక్రమాలలో మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి రుక్మిణి దంపతులు , శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు గన్ను సత్యనారాయణ పద్మలత, గుమ్మడవెల్లి లక్ష్మీనారాయణ స్వరూప, గుండెబోయిన రాములు నిర్మల, బండి రామ్ కట్టయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటి ఫీవర్ సర్వే

మంగపేట, సెప్టెంబర్ 2, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల శనగకుంట గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే మరియు డ్రైడే, హెల్త్ క్యాంపు నిర్వహించనట్టు డాక్టర్ యమునా తెలిపారు. ఈ సందర్భంగా జ్వరం పీడితుల రక్త నమోనాలను సేకరించి పరీక్షలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేసి, గ్రామ ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి, పరిసరాల మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ యమున ,హెచ్ వి పద్మ, ఏఎన్ ఎం సారమ్మ మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వర్షానికి అతలాకుతలమైన రోడ్లు,ఇండ్లలను పరిశీలిస్తున్న మంత్రి సీతక్క**

**ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క**

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా లో వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్నటు వంటి భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఆస్తి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్యాయం చేసి సహాయక చర్యల్లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఎవ్వరు ఫోన్ చేసినా సరే వెంటనే స్పందించాలని అందరూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముందుగా పోలీస్ శాఖ వారు ,రెవెన్యూ శాఖ వారు, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ లోతట్టుగా ఉన్నటువంటి ప్రాంతాలకు చెందిన గ్రామాలకు హెచ్చరికలు జారీ చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని కోరారు, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా,అధికార యంత్రాంగాన్ని ముమ్మరం చేయాలని కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్ కి మంత్రి సీతక్క ఎమ్మెల్యే సిఫారసు చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ సీతారాం తండా దగ్గర ప్రమాదం షాత్తు నీటి ప్రవాహంలో కొట్టుకపోయి చనిపోయినటువంటి తండ్రి కూతురు అశ్విని మరియు మాంగిలల్ కు సంతాపం తెలిపారు దేశం రాష్ట్రం ఒక గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిందని



ఎమ్మెల్యే మంత్రి దిగ్భ్రాంతికి గురయ్యారు, సీతారాం తండా మీరు ప్రవాహానికి దగ్గరగా ఉండడంతో ఊరు ఊరు నీటి ఉధృతికి చిన్న భిన్నం కావడంతో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇళ్లపైకి ఎక్కి వాళ్ళ ప్రాణాలను కాపాడుకోవడం జరిగింది వెంటనే సీతక్క ఎమ్మెల్యే ఆ తండాను సందర్శించి ప్రజల వద్దకు చేరుకొని ఆ యొక్క తండాన్ని మొత్తం తిరిగి వాళ్ళ యొక్క బాగోగులను అడిగి తెలుసుకుని అధైర్య పడద్దని వారి వెంట ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని వారికి ఉండడానికి స్థావరాన్ని కల్పిస్తామని నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తామని తర్వాత గతిలో వారికి ఇండ్లను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసాని ఇచ్చారు.అవసరమైతే గాని బయటికి రావద్దని ఇలాంటి సహాయ సహకారాలు కావాలన్నా పోలీస్ శాఖ ని గాని రెవెన్యూ శాఖ వారిని వెంటనే సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, దనసరి సీతక్క, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్, పలు శాఖలకు సంబంధించిన అధికారులు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**



చెన్నారావుపేట సెప్టెంబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి నరసయ్య గౌడ్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు కూస సుదర్శన్, కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, మెంతుల రమేష్, చెవ్వ వెంకటేశ్వర్లు, దొంతి శ్రీనివాస్, సంకటి చంద్రమౌళి, లక్క విజయ్, కేతిడి జైపాల్ రెడ్డి, లక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సేవలు చిరస్మరణీయం

**గ్రామశాఖఅధ్యక్షులు యాకయ్య**



నెల్లికుదురు సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): వైయస్ రాజశేఖర్ రెడ్డిసేవలు చిరస్మరణీయంమనిపట్టణ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులురత్నపురం యాకయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలో వైయస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రత్నాపురం యాకయ్య వై యస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్ పేదల పెన్నిధి వైయస్సార్ వైయస్సార్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులువరిపెల్లి పూర్ణచందర్,ఓబీసీమండలఅధ్యక్షులుఆకుల నరసయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్,మండలనాయకులుహెచ్ మల్లేష్ ,ఎన్ ఎస్ యుఐమండలఅధ్యక్షులుపెరుమాండ్ల సాగర్,గ్రామ ఉపాధ్యక్షులుహెచ్ రవి,గ్రామ ప్రధాన కార్యదర్శి ఆకులనాగన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరి పెళ్లిమల్లయ్య,డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, మామిడాల లోకేష్,రత్నపురం భద్రయ్య,చంద్రు నాయక్,గార రామచందర్, తదితరులుఉన్నారు,

# కోటగుళ్ల గణపేశ్వరునికి లక్ష బిల్వార్చన

**అభిషేకంలో పాల్గొన్న భక్తులు**

**పొలాల అమావాస్య సందర్భంగా బిల్వ పత్రాలతో ప్రత్యేక అలంకరణ**

**కోటగుళ్ళలో ముగిసిన శ్రావణమాసోత్సవాలు**

గణపురం సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణ మాస పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని చివరి సోమవారం స్వామివారికి లక్ష బిల్వర్చన కార్యక్రమాన్ని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం గణపతి పూజ తో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. రుద్రాభిషేకం అనంతరం స్వామివారికి లక్ష బిల్వార్చన నిర్వహించి బిల్వపత్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను గా జులను అందజేశారు. చివరి సోమవారంతో కోటగుళ్లలో



శ్రావణమాసోత్సవాలు ముగిసాయి.





## స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన పెసా కో,ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్

ఏటూరునాగారం, సెప్టెంబర్ 02( మేజర్ న్యూస్ సూర్య ): గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం,ఎస్బిఐ ఆర్సీటీ , సహకారంతో మండల కేంద్రం, లోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ఫంక్షన్ హాల్ లో యువతులకు, మహిళలకు మగ్గం, ఎంబ్రాయిడరి, మొదలగు వాటిపై ఉచిత శిక్షణ తో పాటు భోజన వసతి కల్పిస్తున్న యాజమాన్యం వారికి,పెసా కో,ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్,సోమవారం సందర్శించడం జరిగింది.వారు ఈ సందర్భంగా, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు . ఈ సంస్థలు మరొక సదవకాశాన్ని ఏజెన్సీ లోని అన్ని వర్గాల యువతులకు, మహిళలకు ఈ నెల 18 వ తేది నుండి 30 వ తేది వరకు జనపనార, సంచుల తయారీ కూడా, ( జూట్ బ్యాగ్స్ ) 35 మందికి 13 రోజుల పాటు ఉచిత భోజనం, శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలియజేసారు. ఆసక్తి ఉన్న ఆదివాసీ యువతులు , మహిళలు ఈ నెల 2 వ తేది నుండి దరఖాస్తులు చేసుకోవాలని, పారం తో ఆధార్ , తెల్ల రేషన్ కార్డు, జీరాక్స్ ప్రతులు 4 ఫోటోస్ వెంట తీసుకొని రావాలని తెలిపారు. దీంతో పాటు అగర బత్తిల తయారీ పై శిక్షణ



ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి సతీశ్, సహాయ కార్యదర్శి రమేష్,కోశాధికారి వెంకట్రావు, దడిగల సమ్మయ్య,రెబ్బల లక్ష్మణ్, లలిత, సమ్మక్క, సుశీల తో పాటు ఆనంతుల రజిని,సృజన , మగ్గం, ఎంబ్రాయిడరీ నేర్చుకుంటున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రం పనులను

# త్వరితగతిన పూర్తి చేయండి

**సెప్టెంబర్ 9 తేదీ నాటికి ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేయాలి**

**ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి**

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: ఈ నెల 9వ తేదీన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను నగర మేయర్ గుండు





సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కాళోజీ కళా క్షేత్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ కళాక్షేత్రంలోని ఏవైనా అదనపు పనులు ఉంటే నాలుగు రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ నాటికి ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. వీరి వెంట పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలి

**వైద్యులకు షోకాజ్ నోటీసులిస్తా**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్2,మేజర్ న్యూస్(సూర్య): రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. అన్నారు.సోమవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(ఏరియా ఆసుపత్రి)ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా వార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆరుగురు వైద్యులు రోగులకు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.వానాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున వైద్యులు సెలవులు తీసుకోరాదని రోగులకు అందుబాటులో లేకపోతే చర్యలు తప్పవని ఇటీవల చెప్పడం జరిగిందన్నారు.అయినా కూడా ఆరుగురు వైద్యులు రోగులకు అందుబాటులో లేరని వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.వైద్యులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో డి ఎస్ వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ వో డాక్టర్ సుధీర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జనార్ధన్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఉద్యోగులను సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్

**ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



పాలకుర్తి సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్: సమయపాలన పాటించని ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేయాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమయపాలన పాటించని ఉద్యోగులు సెలవులు తీసుకోకుండా డ్యూటీ డుమ్మా కొట్టే ఉద్యోగులపై సస్పెన్షన్ వెయిట్ వేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్పిటల్ లో స్టాఫ్ రిజిస్టర్లు తనిఖీ చేసి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోగులకు సరిపడా ఔషధ నిలువలను ఉంచుకోవాలని, నిత్యం రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ తప్పకుండా పాటించాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని సిబ్బందిని, క్యాటరింగ్ వాళ్లను హెచ్చరించారు. కేజీబీవీ వసతి గృహాన్ని సందర్శించి పర్యవేక్షించారు. విద్యార్థుల ఆరోగ్యావిషయాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు ఆయన తాసిల్దార్ శ్రీనివాస్ ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## కుమారుడి ఆచూకీ కోసం తల్లిదండ్రుల ఎదురుచూపులు

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్): కుమా రుడికి ఇరాన్ దేశంలో నేవీ ఉద్యోగం వచ్చిందని సంబరపడ్డ తల్లిదండ్రుల ఆనందాలు ఆవిరయ్యాయి. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుర్రం రమ సమిరెడ్డి ల కుమారుడు గుర్రం శ్రీమాన్ (24) గత సంవత్సరం నవంబర్ 22, 2023 రోజున ఇరాన్ దేశంలో ప్రైవేట్ నేవీ ఉద్యోగంలో చేరాడు. శిక్షణ అనంతరం నెల తర్వాత డిసెంబర్ 23న ఆయన విధులు నిర్వహించే షిప్ (పడవ) గల్లంతైనట్టు అక్కడి అధికారులు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు శ్రీమాన్ ఆచూకీ కానీ ఏ వివరాలను తెలుపలేదు. అక్కడి నేవీ అధికారులను అడగగా శ్రీమాన్ మరణించలేదు, ఎక్కడికో వేరే ఏదో దేశానికి చేరి ఉంటాడు అని మిస్సింగ్ కేసు ఫైల్ చేసినట్టు ఇక్కడి తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో శ్రీమాన్ తల్లిదండ్రులు గుర్రం రమా సమ్మిరెడ్డిలు కుమారుడి ఆచూకీ కోసం పది నెలలుగా ఎదురు చూస్తూనే ఉన్నారు. దేశం కానీ దేశం అయినందున చేసేది ఏం లేక ఏడ్చుకుంటూ అప్పటి ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, మంత్రి సీతక్కకు కూడా విన్నవించారు. కానీ అప్పటినుండి ఇప్పటివరకు ఒక సంవత్సరం అయినా కూడా ఇప్పటివరకు శ్రీమాన్ జాడ తెలియలేదు. శ్రీమాన్ మృతి చెందాడా? వేరే ఏదైనా దేశానికి వెళ్ళాడా అంతు చిక్కని ప్రశ్న గానే మిగిలింది. ఎవరికి చెప్పినా వారి గూడును పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో ఆదుకునే హస్తం కోసం ఎదురుచూస్తున్న శ్రీమాన్ తల్లిదండ్రులు శనివారం ఆగస్టు 31న కేంద్ర వ్యవహారాల సహాయ మంత్రి, మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ను బాధిత కుటుంబమైన గుర్రం రమా సమ్మిరెడ్డి, బంధువులు కలిశారు. దీంతో స్పందించిన బండి సంజయ్ కేంద్ర హోంశాఖ వ్యవహారాల సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ వారి బాధను విని, నేను తప్పకుండా మీ కుమారుని సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ 10 రోజులలో అవసరమైతే ఇరాన్ దేశంలో జరిగిన సంఘటనా స్థలంలోని ప్రైవేట్ నేవీ కంపెనీ ఓనర్ ఇస్మాయిల్ తో గాని భారతీయ రాయబారులతో గాని సంప్రదించి సమస్య పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని, అక్కడ పరిస్థితులను తెలుసుకొని మీ అబ్బాయి సమస్య ను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అయినా, అధికారులైన నా కుమారుడు గుర్రం శ్రీమాన్ ఆచూకీ ఏమైనట్లు తెలుపాలని ప్రభుత్వాన్ని మిస్సయిన శ్రీమాన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరానికి అధికారుల చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సెప్టెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 17 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించేందుకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డీవో మంగిలాల్, ఈ.డి.ఏం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాట్రపల్లి విక్టరీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా గిరుక సురేష్



రాయపర్తి. సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన వినాయక దుర్గా మాత ఉత్సవ కమిటీ విక్టరీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా గిరుక సురేష్ ఉపాధ్య క్షులుగా పిండి పోలు బిక్షపతి లు ఏక గ్రీవంగా ఎన్నుకోబడ్డారు సోమవారం గ్రామంలోని ఏర్పాటు చేసిన వినాయక మరియు దుర్గామాతఉత్సవ కమిటీ విక్టరీ యూత్ క్లబ్ సభ్యులు అందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో యూత్ క్లబ్ యొక్క నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులుకార్యదర్శులను ఎన్నుకోబడ్డారు అధ్యక్షుడిగా గిరుక సురేష్ ఉపాధ్యక్షులుగా పెండిపోలు బిక్షపతి కార్యదర్శిగా గాదె రాజు కోశాధికారిగా గుండ్లపల్లి అశోక్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా అధ్యక్షుడు గిరుక సురేష్ మాట్లాడుతూ గ్రామంలో యూత్ క్లబ్ యొక్క అభివృద్ధి కోసం కృషి చేస్తామని వినాయక మరియు దుర్గ మాత ఉత్సవాలను సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు గిరుక యాకయ్య ముగ్రి రాజేందర్ గుండ్లపల్లి భాస్కర్ అశోక్ సతీష్ కుమార్ విష్ణు సోమయ్య యాకయ్య ప్రసాద్ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షం కారణంగా అన్నదాతలు ఆగమాగం

### ఆకెరు మింగిన వరి పొలాలు

### కన్నీళ్లు కారుస్తున్న ఆకెరు పరివాహక రైతులు



నర్సింహులపేట సెప్టెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్. భారీ వర్షం కారణంగా అన్నదాతలు ఆగమాగం,ఆకెర్ మింగిన వరి పొలాలు, కన్నీళ్లు కారుస్తున్న ఆకెర్ పరివాహక రైతులు శనివారం సాయంత్రం నుండి ఆదివారం ఉదయం వరకు కురిసిన కుంభ వర్షానికి మండలంలోని కౌసల్యదేవుపల్లి ఆకెరు వాగు ఉగ్రరూపం దాల్చి దాదాపు 50 అడుగుల ఎత్తుతో ప్రవహించి వాగు పక్కన ఉన్న బత్తిని చిన్న వీరయ్య, బత్తిని వెంకన్న, బత్తిని పెద్దవీరయ్య,బోల్లెద్దు శ్రీను, గంధసిరి సాయిలు, కుమ్మరి సత్తయ్య, వడ్ల బిక్షం గండి రామచంద్రు,సోమయ్య, శ్రీహరి పొలాలు తుడిచి పెట్టకపోవడంతో పాటు పొలాలలో పెద్దపెద్ద లోయలు, ఇసుక మేటలు ఏర్పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా మా పొలాలను పరిశీలించి మాకు నష్ట పరిహారం వచ్చే విధంగా సహాయం చేయవలసిందిగా మండల ఉన్నతాధికారులను కోరారు.అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో కొన్ని చెరువులు తెగిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని అలాంటి రైతులను ప్రభుత్వ అధికారులు స్పందించి ఆదుకోవాలి వివిధ గ్రామాలలో గాలివాన బీభత్సవానికి వరి పంట తో పాటు పత్తి పంట కు ఆపార నష్టం వాటిల్లింది తక్షణమే మండల రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా పంటలను పరిశీలించి నష్టం అంచనా వేసి ప్రభుత్వానికినివేదిక పంపాలని రైతులు కోరుతున్నారు.



# కేసముద్రంలో పర్యటించిన మంత్రి సీతక్క

### వర్ష బీభత్సంతో దెబ్బతిన్న ఇండ్లు,రోడ్లు పరిశీలన

### బాధితులకు పరామర్శ

### బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ

కేసముద్రం, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): వర్ష బీభత్సానికి జల దిగ్బంధమైన కేసముద్రం మండలంలో సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్, అంబేద్కర్ సెంటర్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయడంతో పాటు అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.వర్ష ప్రభావం వల్ల మండలంలో దెబ్బతిన్న ఇండ్లు,వరద బాధితుల వివరాలు సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని రాష్ట్ర మంత్రి సీతక్క తహశీల్దార్ దామోదర్ ను





ఆదేశించారు.కేసముద్రం పట్టణంలో వర్షపు నీరు సక్రమంగా ప్రవహించక పోవడానికి, ఇండ్లలోకి నీరు రావడానికి, పట్టణం జలదిగ్బంధంలో చిక్కుకోవడానికి గల కారణాలు పరిశీలించి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి సీతక్క ఎమ్మెల్యే మురళి నాయక్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో రాష్ట్ర మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ (రెవెన్యూ), మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు,మానుకోట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ ఉమా మురళి నాయక్, కల్వల గ్రామ మాజీ సర్పంచ్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు, బండారు దయాకర్, బండారు వెంకన్న,బట్టు శ్రీనివాస్, చిలువేరు సమ్మయ్య గౌడ్,తరాల వీరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, ధరావత్ బాలు నాయక్, బానోత్ చిన్న వెంకన్న,షేక్ ముజ్జు,మహమ్మద్ రఫీ ఖాన్, మహమ్మద్ తాజుద్దీన్,అల్లం గణేష్, తోట అఖిల్, బాదావత్ సుమన్, తరాల సుధాకర్, యశ్వంత్, రియాజ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



గీసుగొండ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను గీసుకొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. కరెంటు కోతలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో వ్యవసాయ రంగానికి ఉచిత కరెంటును అందజేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు.వైయస్ హయాంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేరిందని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా విద్యార్థుల జీవితాలు మార్చిన గొప్ప నాయకుడు వైఎస్. మైనారిటీలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించినారన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్సులు ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి, టీపీసీసీ స్టేట్ సెక్రటరీ సౌజన్య, నాయకులు వీరగోని రాజకుమార్,కొమ్ము శ్రీకాంత్,వజ్ర రాజు,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి జ్వర సర్వేను పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్(సూర్య):ఇందిరా నగర్ సబ్ సెంటర్ నందు ఓపి రిజిస్టర్ లను పరిశీలించి జ్వరం వచ్చిన వారికి రక్త పూత నమూనాలు సేకరించాలని అలాగే మందులను అందజేయాలని సూచించడం జరిగింది అలాగే వివిధ రకాల వ్యాధుల కు సంబంధించి వచ్చే వారి నీ పరీక్షించి మందులను ఇవ్వాలని కోరినారు అలాగే కంకర బోడు నందు నిర్వహిస్తున్న జ్వర ఇంటింటి సర్వేను పరిశీలించడం జరిగినది ఎవరికైతే జ్వరము ఒళ్ళు నొప్పులు చిన్నచిన్న ఇబ్బందులు ఉన్న వారిని నమోదు చేసుకొని మందులు ఇవ్వాలని తెలపడం జరిగింది అలాగే డ్రైనేజీ నీటి నిల్వ ఉన్నచోట తిమోపాస్ చల్లించడం జరిగింది. అలాగే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగినది ప్రతిరోజు సేకరించిన సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి అందజేయాలని తెలపడం జరిగినది..ఈ కార్యక్రమంలో పిడిఎమ్ఓ డాక్టర్ నర్మద ఏఎన్ఎంలు అశ్విని మరియు ఆశ వర్కర్లు మమత విజయ మహేశ్వరి పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్దంతి



వర్ధన్నపేట సెప్టెంబర్ 02(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండల కేంద్రంలో మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ టౌన్, జిల్లా,మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గురైన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



వర్ధన్నపేట.సెప్టెంబర్02(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఇటీవలే కురిసిన వర్షానికి ముంపు గురైన వర్ధన్నపేట ఏసీబీ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నాళాలు సరిగా లేక రోడ్డుపై నీళ్లు రావడం జరిగింది అని పేర్కొన్నారు అనంతరం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి కోతకు గురైన రోడ్డును పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు మరమ్మతు పనులు చేయాలని ఆదేశించిన వర్ధన్నపేట శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరదొచ్చేను బ్రిడ్జి కొట్టుకపోయేను

### ఉద్రుక్తంగా ప్రవహించే వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జి క్రింది భాగం



ఇనుగుర్తి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలం నుండి లాలుతండ మీదుగా అన్నారం వెళ్ళే మార్గంలో గల గుంటి చెరువు సమీపంలోని బ్రిడ్జి గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి వరుద నీరు ఉద్రుక్తంగా ప్రవహించడంతో బ్రిడ్జి క్రింది భాగం కొట్టుకొవడంతో లాలుతండ గ్రామస్తులు భయాందోళనలో మునిగిపోయారు.అన్నారం,మెచరాజుపల్లి,లాలుతండ గ్రామ రైతులు మార్కెట్ కు సరుకులను తరలించాలంటే ఇదే రోడ్డు మార్గం వారికి దిక్కు.లాలుతండ గ్రామస్తులు నిత్య అవసరాలకు ఇనుగుర్తికి రావాలంటే ప్రధాన మార్గం ఇదే,కాని బ్రిడ్జి కుంగిపోవడతంతో రాకపోకలు నిలిచిపోయాయి.బ్రిడ్జి శీథిలవ్యవస్థలో ఉందని పలు మార్లు ప్రజా ప్రతినిధులకు,అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# సంక్షేమ పథకాల ప్రధాత అన్నదాతల ఆత్మ బంధువు వైఎస్ఆర్

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: సంక్షేమ పథకాల ప్రధాత, న్నదాతల ఆత్మబంధువు వైఎస్ఆర్ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు . సోమవారం డిసిసి భవనంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రూవూరి ప్రకాశ్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు గురించి మాట్లాడాలంటే వైఎస్ఆర్ కి ముందు తరువాత అని చెప్పుకోవాల్సిందేని అన్నారు. వైఎస్ఆర్ భౌతికంగా దూరమైనా ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, కూర వెంకట్ , బినీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డి, నల్ల సత్యానారాయణ, తౌటం రవీందర్, హనుమకొండ రాజేందర్, రహీమున్నిస్సా బేగం , మేరీ, సుకన్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పొలాల అమావాస్య సందర్భంగా

# ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

### శ్రావణమాసం చివరి రోజు కాబట్టి భారీగా భక్తులు



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్(సూర్య): ముత్యాలమ్మ తల్లి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణ మాసం చివరి రోజు కావడంతో ముత్యాలమ్మకి మొక్కలు చెల్లించుకోవడం జరిగింది. ఈ



మాసంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. పాడి పంటలు పండాలని, అంటు వ్యాధులు రాకుండా గ్రామ దేవత కాపాడాలని వేడుకలు చేస్తారు.

### నాగారం గ్రామంలో కట్కూరి ఆధ్వర్యంలో

# వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



పరకాల రూరల్ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్: డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను పురస్కరిం చుకొని పరకాల మండలంలోని నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కట్కూరి మాట్లాడుతూభారత దేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా రైతులకు ఋణ మాఫీ చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు ఆరోగ్యశ్రీ,108, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, అర్హులైన పేదలకు పెన్షన్లు మరియు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, అందించిన ఘనత వైయస్సార్ దేనిని ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు.రాజశేఖరరెడ్డి లేని లోటును ఎవ్వరూ పూడ్చలేరని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి బిక్షపతి,బొజ్జం తిరుపతి,కోసరి రాజు,ఈర్ల అశోక్,మార్క కిరణ్, నాగుల అశోక్, పోతురాజు రాములు, రవిచంద్ర చారి,బొజ్జం రాజు, అనిల్,గుండెబోయిన మల్లయ్య,మార్క జయశంకర్,బండారి శేఖర్,పసుల మహెందర్,గూల్ల దేవేందర్, మోతె సుదర్శన్, శ్రీపతి బుజ్జన్న,అల్లె రాజయ్య, భద్రయ్య,ముంజాల కుమార్,బొజ్జం మంకయ్య పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రధాత వైఎస్ఆర్

### ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



పరకాల, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: సంక్షేమ పథకాల ప్రధాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొ య్యడ శ్రీనివాస్, సినియర్ నాయకులు పూజారి సాంబ య్యలు అన్నారు. సోమవారం పరకాలలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టి సినియర్ నాయకులు బొచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నాయకులు పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చిన్నాల గోనాథ్, పసుల రమేష్, జాఫర్ రిజ్వి, మడికొండ సంపత్, మ డికొండ శ్రీను, చందుపట్ల రాఘవరెడ్డి, దామ రజిని, బొమ్మకంటి చంద్రమౌళి, ఎండి అలీ, లక్కం వసంత, కోమల, రవికుమార్, రాఘవ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడండి

### నాగయ్య పల్లి మనుగొండ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

### వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశం

### స్వయంగా ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉదృతంగా ప్రవహిస్తున్న నీటితో గీసుగొండ మండలం మనుగొండ గ్రామంలో నాగయ్యపల్లి రోడ్ కొట్టుకొని పోవడం, నర్శింహుల చెరువు కట్ట కోతకు గురి కావడంతో సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. మనుగొండ- నాగయ్య పల్లి గ్రామాల మధ్య గల రోడ్డు తెగి నీరు ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం





ఏర్పడటంతో అధికారులతో కలిసి రొడ్డును పరిశీలించారు.అనంతరం నరసింహుల చెరువు కట్టను ఎంఎల్ఏ స్వయంగా ట్రాక్టర్ ను నడుపుకుంటూ అధికారులు, రైతులతో కలిసి వెళ్లి పరిశీలించారు. చెరువు కట్ట మరమ్మతు పనులతో పాటు నాగయ్య పల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వాగు పై రోడ్డు వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన నిధుల మంజూరికి తాను కృషి చేస్తానని అధికారులు ఎస్టిమేట్ వేసి తనకు ఇవ్వాలని ఎంఎల్ఏ కోరారు. కార్యక్రమంలో గీసుకొండ సీఐ బాబూలాల్ ,తహసిల్దార్ రియాజుద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ,నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, టిపిసిసి స్టేట్ సెక్రటరీ భీమగాని సౌజన్య, మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎం ఆసుపత్రిని సందర్శించిన ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి

వరంగల్ టౌన్ సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వరంగల్ లోని ప్రభుత్వ మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్, తదితర విభాగాలను పరిశీలించిన అనంతరం ఆయన వంట గదిని పరిశీలించి, ప్రతిరోజు ఎంతమందికి భోజనం తయారీ, రోగులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఆహారం గురించి డైటీషియన్ అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం, నిర్వహిస్తున్న శస్త్ర చికిత్సల గురించి సీఎం స్పెషల్ పర్సనల్ సెక్రెటరీ అడగగా, జనరల్, ఈఎన్టీ , ప్లాస్టిక్ సర్జరీలు, పాలిగ్రామ్, నీ, హిప్ రీప్లేస్మెంట్, యాంజియోగ్రామ్, పిటిసి, యూరాలజీ, కిడ్నీ కు సంబంధించిన క్షేత్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళి





వివరించారు.ఆసుపత్రిలో రాత్రివేళ నైట్ డ్యూటీ చేసే మహిళా డాక్టర్లకు కల్పించిన వసతి గదులను ఆయన పరిశీలించి, వారి రక్షణ కొరకు మహిళా సెక్యూరిటీ గార్డులతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవలే ఆసుపత్రికి ఇరువైపులా మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.శిథిలావస్థలో ఉన్న స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని అజిత్ రెడ్డి పరిశీలించి నర్సింగ్ విద్యార్థులకు కల్పించిన వసతి గురించి కలెక్టర్ ను అడిగి తెలుసు కున్నారు. నర్సింగ్ విద్యార్థులకు నగరంలోని గృహ నిర్మాణ శాఖ వారి రామ్ కి అపార్ట్మెంట్స్ లో వసతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓలు మురళి, శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారం బ్యాంక్ వద్ద రైతుల ధర్నా

**బ్యాంక్,వ్యవసాయ అధికారుల తప్పిదంతో ఇబ్బందులు**

**వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్**

**తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి**

**జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాల రెడ్డి**

గీసుగొండ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాల రెడ్డి ఆరోపించారు.సోమవారం గీసుగొండ మండలం ధర్మారం గ్రామ బ్యాంకు ముందు వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై 6 గ్రామాల రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందం ర్భంగా అంశాల రెడ్డి మాట్లాడుతూ 2023 డిసెంబర్ చివరి రోజు వరకు 2 లక్షల రూపాయల రుణం పొందిన రైతులకు ఒకేసారి మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించి ఎన్నికల్లో గెలచిందని,తర్వాత 2018 నుండి 2023 రోజు డిసెంబర్ వరకు 2 లక్షల రూపాయలు మాఫీ చేస్తామని ప్రకటించారని, ఆగస్టు నెలలో చివరి రోజు వరకు 2 లక్షల రూపాయల రుణమాఫీని రైతు ఖాతాలో జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈరోజు వరకు కూడ జమ చేయకుండా ఉండడం వలన రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.స్థంభంపల్లి,పోతురాజు పల్లి,ధర్మారం, వసంతాపూర్,బొడ్డు చింతలపల్లి, నాగయ్య పల్లి , గొర్రెకుంట గ్రామాలకు చెందిన 1293 రైతలకు 280 మంది కి మాత్రమే మాఫీ అయ్యిందని,మిగిలిన రైతులకు బ్యాంక్, వ్యవసాయ అధికారుల తప్పిదం తో రుణమాఫీ కాలేదని ఆరోపించారు .ప్రభుత్వం పెట్టిన గడువు పూర్తి అయిన ఈరోజు వరకు రైతుల ఖాతాలో జమ చేయలేదని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేశామని చెప్తున్నారని, బ్యాంకర్ల వద్దకు రైతులు వెళితే ఇంకా రుణం మాఫీ కాలేదని బ్యాంకర్లు రైతులను తిప్పుకుంటున్నారని తెలిపారు.బ్యాంకర్లు, ప్రభుత్వం కలసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసిన రూపాయలను రైతు ఖాతాలో జమ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య,రైతుల కే.ముత్తిలింగం, బి. సాగర్, ఎం. కోటయ్య, పేరుపల్లి రవి, సుందరయ్య, ఇందూరి రాజిరెడ్డి, ఎరుకల సంపత్ రెడ్డి, రమేష్ శ్రీనివాస్, రవీందర్, మల్లేశం పాల్గొన్నారు.

## ముక్క వెంకట్రాజం కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

పరకాల ,సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన ముక్క వెంకట్రాజం పార్థివ దేహానికి సోమవారం బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరకాల పట్టణానికి చెందిన ముక్క వెంకట్రాజ్యం గత కొద్ది సంవత్సరాలుగా పరకాల పట్టణంలో ఆడిటర్ నిప్పని సత్యనారాయణ కార్యాలయంలో అకౌంటెంట్ గా విధి నిర్వహణ నిర్వహిస్తూ పరకాల వ్యాపార సంస్థలకి షాపుల యజమానులకు సుపరిచితుడైన ముక్క వెంకటరాజాం కొద్ది రోజులుగా అనారోగ్యనికి గురై చికిత్స పొందుతూ సోమవారం రోజు న పరమపదించగా పరకాల బిఆర్ఎస్ నాయకులు నిప్పని సత్యనారాయణ కుంకుమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చేకూరుస్తూ పరామర్శించారు.



## రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్; ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ సెప్టెంబర్ మాసం మొత్తం చేపట్టే రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.సోమవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో మహిళలు, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, సీడీపీఓలకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేది నుంచి 30 వరకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్నినిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోషణ్ మాహ్ ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. 3 నుంచి 30 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, ఇందులో భాగంగా అంగన్వాడీ చిన్నారుల బరువు, ఎత్తు కొలతల నివేదికను వారంలోగా అందించాలని, చిన్నారులచే కథలు చెప్పుట, 0–5 ఏళ్ల పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కే బృందాలు



గుర్తించాలని, ఆ పూర్తి నివేదికను 28వ తేదీ వరకు సమర్పించాలని ఆదేశించారు. ఆశాలు, ఏఎన్ఎంలు తక్కువ బరువు ఉన్న చిన్నారుల ఇళ్లను సందర్శించి, పిల్లల తల్లిదండ్రులకు తాగునీరు, చేతుల శుభ్రత, శానిటేషన్, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ పూర్తి నివేదికను నెలాఖరులో ఇవ్వాలని సూచించారు. అలాగే పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించాలని, రక్తహీనత పై మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యలక్ష్మి కింద బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని, వంటల పోటీలు, న్యూట్రీ గర్డెన్లను ఏర్పాటు చేయాలని, పిల్లల, మహిళా సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. సెక్టార్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కే లు, పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి, ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని వివరించారు. అనంతరం రాష్ట్రీయ పోషణ్ మాహ్ గోడ పత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డీఈవో రాము, డిఐఓ స్వర్ణలత, డిఎఓ రామారావు నాయక్, డిసిఎస్ఓ సరస్వతి, ఏఈ ఇంజనీర్ చామంతి, సిడిపిఓలు రమాదేవి, ఫ్లోరెన్స్, మెడికల్ అధికారి శ్రీలత, అంగన్వాడీ సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పథకాలు సాధించిన క్రియేటివ్ కరాటే డో కు చెందిన విద్యార్థులు



పరకాల, సెప్టెంబర్ 02, మేజ న్యూస్: షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కాజిపేట్ లొ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించగా టోర్నమెంట్ లో క్రియేటివ్ కరాటే డో కు చెందిన చిన్నారులు పాల్గొని పలు పథకాలు సాధించినట్లు కరాటే కోచ్ మాడ సంపత్ తెలిపారు . జూనియర్ బాలికల స్పారింగ్ విభాగంలో బి. సరయు బంగారు పథకం, జి శ్రేష్ఠ వెండి పథకాలు సాధించారు. సబ్ జూనియర్ బాలికల స్పారింగ్ విభాగంలో పిట్ట అన్వికా సేనా బంగారు పథకం, హుజీరా వెండి పథకాలు సాధిచారు. జూనియర్ బాలికల కటా విభాగంలో నాశ్రా తబస్సుమ్ వెండి పథకం సాధించారాని సంపత్ తెలిపారు. విజేతలను షిటోరియు కరాటే అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి పాపయ్య అభినందించారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### ఈ నెల 9న వరంగల్ కు రానున్న సిఎం

### అభివృద్ధి పనులపై పలు శాఖల అధికారులతో సమీక్షా

### ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి

హన్మకొండ సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర ప్రతిపాదిత అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి సమీక్షించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 9వ తేదీన జిల్లా పర్యటనలో భాగంగా పలుఅభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న కాళోజీ కళా క్షేత్రం, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియ, వరంగల్ బస్టాండ్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ





వ్యవస్థ, స్మార్ట్ సిటీ, ఎయిర్పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రతిపాదిత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, ఆక్సిజన్ పార్క్, వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో పాటు కుడా, మున్సిపల్, ఆర్ అండ్ బీ, సాగునీటి పారుదల, రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో సమీక్షించారు.అదేవిధంగా రెండు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జిల్లాల్లో చేపట్టిన, చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు.ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ,హనుమకొండ, నర్సంపేట ఆర్డీవోలు వెంకటేష్, కృష్ణవేణి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు .



## పరిపాలన భవన నిర్మిత ప్రాంతాన్ని పరిశీలించిన సి ఎం ప్రత్యేక కార్యదర్శి

### నిర్మాణ తీరును వివరించిన మేయర్

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 02 ,మేజర్ న్యూస్: బల్దియా ప్రాంగణంలో నూతనం గా నిర్మించనున్న పరిపాలన భవన ప్రాంతాన్ని సోమవారం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మేయర్ సుధారాణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ ఆయన కు భవన నిర్మాణ తీరును వివరించారు. జిడబ్ల్యూ ఎం సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండోర్ స్టేడియం గురించి అజిత్ రెడ్డి అడగగా స్టేడియంలో షటిల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల తో పాటు జిమ్ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. కార్యక్రమం లో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తదితరులు పాల్గొన్నారు.

# పరకాల అమరవీరుల త్యాగాలు, బలిదానాలు మరువలేనివి

పరకాల, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, బానిస బంధాల విముక్తి కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన త్యాగధనులు, అమరవీరులు చిరస్మరణీయులని వారి ఆశయ సాధనకు అందరం వారసులమేనని స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం పక్షాన రేపాల నరసింహా రాములు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బూసి ప్రభాకర్ రెడ్డి లు అన్నారు. 1947 సెప్టెంబర్ 02 పరకాలలో జరిగిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ ఊరేగింపు కార్యక్రమంలో తాలూకాలోని పలు గ్రామాలకు చెందిన 4000 మంది దేశభక్తులు పాల్గొనగా, 20 మంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజాం పోలీసుల తుపాకీ తూటాలకు బలియై రక్తతర్పణం చేసి అమరులయ్యారని తెలిపారు. అట్టి అమరవీరుల త్యాగాలు, బలిదానాలు వృధా పోకుండా భావి తరాలకు చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయన్నారు. పరకాల అమరవీరుల సంస్మరణ దినమును పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం, వయోవృద్ధుల సంక్షేమ సంఘం, అమరజీవి కట్టంగూరి నరసింహారెడ్డి సేవా సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 సోమవారం అమరవీరుల స్మారక భవనం ఆవరణ లోని అమరవీరుల స్మారక శిలాఫలకానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రేపాల నరసింహారాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమరవీరుల జ్ఞాపకాలను నెమరు వేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించి , అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధుల వారసుర సంఘం పక్షాన రేపాల



నరసింహా రాములు, వయావృద్ధుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు బూసి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడిపాక సమ్మయ్య, కోశాధికారి ఎడ్ల సుధాకర్, ఏరుకొండ రామదాసు, జంగేటి సారంగపాణి, బి సారయ్య ,రేగూరి రాఘవరెడ్డి, పోరండ్ల కైలాసం ,కట్టంగూరు నరసింహ రెడ్డి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ముదురుకోళ్ల సంపత్, శివ, అలీ మున్నీసా, సాంబక్క, లక్ష్మి ,దాసరి మల్లికాంబ, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా పోరాడి

### అసువులు బాసిన అమర వీరులు చిరస్మరణీయులు

### శివాజీ యువసేన గౌరవ అధ్యక్షులు ఆర్పి జయంత్ లాల్



పరకాల, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, బానిస బంధాల విముక్తి కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన త్యాగదనులు, అమర వీరులు చిరస్మరణీయులు శివాజీ యువ సేన గౌరవ అధ్యక్షులు ఆర్పి జయంత్ లాల్ అన్నారు. సోమవారం నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన పరకాల పోరాట యోధులకు ఆర్పి జయంత్ లాల్ ఆధ్వర్యంలో శివాజీ యువ సేన ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్పి జయంత్ లాల్ మాట్లాడారు. కార్యక్ర మంలో శివాజీ యువసేన కమిటీ సభ్యులు వెల్దండి హేమంత్, అనంతుల ఉమామహేశ్వర్, ఎండి ఖాసీం, అశ్రిత్, శ్రీనివాస్, అఖిల్, నిఖిల్, వంశీ, పవన్, సమీర్, ఆదర్శ్ , సాయి చరణ్, అక్రమ్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

# నార్లవాయి క్రాస్ రోడ్ వద్ద తెగిన రొడ్డును పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే

సంగెం, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సంగెం మండలం నార్లవాయి క్రాస్ రోడ్ వద్ద తెగిన తాత్కాలిక రొడ్డును సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. నల్లబెల్లి, మొండ్రాయి మధ్య ఆర్ అండ్ బి రోడ్ పనులు జరుగుతుండగా నిర్మిస్తున్న కల్వర్టుల కోసం నార్లవాయి క్రాస్ వద్ద తాత్కాలికంగా నిర్మించిన రోడ్ ను భారీ వర్షాలతో కొట్టుకు పోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.సమాచారం తెలుసుకొని సోమవారం ఎమ్మెల్యే రేవూరి అక్కడికి వచ్చి సందర్శించారు. అక్కడి నుండి రాకపోకలకు ఇబ్బంది కాకుండా వెంటనే పైప్ లు వేసి తాత్కాలిక రోడ్ ను నిర్మించాలని, కల్వర్ట్ ల నిర్మాణం పూర్తి చేసి రోడ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాట్రపల్లి, వెంకటాపురం గ్రామాల మధ్య రోడ్డు తెగిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తన దృష్టికి వచ్చిందని వెంటనే రోడ్ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్ లకు, అధికారులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫోన్ చేసి ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



